ఈ సదస్సులో సంస్థ వారు క్రింది విధంగా మాట్లాడటం జరిగింది. ఈ గ్రామాలలో ఇకపై బోర్లు వేసినా నష్టపోకుండా వుండాలంటే ఒకటే పరిష్కారం. నీరు బాగానే వస్తూ అనుకోకుండా ఎండిపోయిన బోర్లు వుంటే వాటిని గుర్తించి దానికి దగ్గరలో నీటి పరివాహక ప్రాంతం వుంటే, అలాంటి చోట రీఛార్జ్ బోర్ వెల్ పద్ధతిని పాటించమని చెప్పడం జరిగింది. రీఛార్జ్ బోర్ వెల్స్ 10x10x10 గుంత తీసి దానికి లోకల్ బోర్డర్స్ మరియు స్యాడండ్, నైలాన్ మెష్, 20 యం.యం. కంకరతో దానిని నింప వచ్చు. దాంతో వచ్చే కొద్ది పాటి వర్షపు నీటిని దానికి మళ్లిస్తే అది తిరిగి రీఛార్జ్ అవుతుందని నిపుణులు సలహాలివ్వడం జరిగింది.

అప్పుడు జన జాగృతి సుగమ్ ప్రాజెక్ట్ నుండి నిపుణుల సలహా మేరకు రీఛార్జ్ వారు గుంత తీసి, వారు చెప్పిన సలహాలను, సూచనలను పాటించడం జరిగింది.

వర్షాభావ పరిస్థితుల వలన ఒకప్పుడు 2 ఇంచీల నీరు వచ్చే బోరు బావి వున్నట్టుండి ఎండిపోయింది. ఆ వ్యవసాయ బోరు క్రింద 2 ఎకరాల వేరు శెనగ, ప్రొద్దుతిరుగుడు, కూరగాయలు పండించేవారు. దాంతో పాటే 1 ఎకరాలో మామిడి చెట్లు పెట్టి పంటను కాపాడుకొనేవారు. అయితే ఈ సారి ఒక చుక్క కూడా నీరు రాలేదు. వేసిన పంట ఎండిపోయి, ఏమి చేయాలో తెలియక, ఇక వ్యవసాయం దండగ అని బెంగుళూరుకు ప్రయాణమవుతుండగా 2012లో వచ్చిన "నీలం" తుఫాను వలన వర్షాలు విపరీతంగా పడటంతో ఆ బోర్లలో వర్షపు నీరు చేరింది. దీని కారణంగా నీరు వుందని ఈ రీఛార్జ్ చేసిన బోర్‌వెల్‌కు మోటారు బిగించగా ఒక ఇంచి నీరు పడటం జరిగింది. అప్పటి నుండి 150 మామిడి చెట్లకు డ్రిప్ అమర్చి వాటికి నీరు అందించి కాపాడు కొంటున్నాడు. వేసవిలో కూడా మామిడి చెట్లకు కావలసినంత నీరు అందుతోంది. ఈ రీఛార్జ్ బోర్‌వెల్‌లో నీరు అధికంగా చేరడం వలన అక్కడున్న త్రాగునీటి బోర్లలో మరియు హ్యాండ్ పంప్‌లలో కూడా నీటి మట్టం తీయగా నీటి శాతం పెరిగినట్లు తేలింది. చివరికి బెంగుళూరుకు పోవాలనుకొని ప్రయాణమైన రైతు వ్యవసాయం చేసుకొంటూ 150 మామిడి చెట్లను పోషిస్తున్నాడు. ఇతనిని ఆదర్శంగా తీసుకొని ఎంతో మంది రైతులు ముందుకు రావడం జరిగింది.



# ముందు మాట

జన జాగృతి సంస్థ, అనంతపురం జిల్లా, గాండ్ల పెంట మండలంలో గల మద్దివారి గొంది గ్రామ పంచాయితి మరియు నల్లమాడ మండలం మసకవంక పల్లి గ్రామ పంచాయితీలలో గల గ్రామాలలో 2011 సంవత్సరము జూలై మాసము నుండి "సుస్థిర భూగర్భ జల యాజమాన్య ప్రాజెక్టులు" (సుగమ్) ప్రారంభించడం జరిగినది. ఈ కార్య క్రమమునకు "సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటి (సి.డబ్ల్యూ.యస్.)", యూరోపియన్ యూనియన్ మరియు బ్రెడ్ ఫార్ ది వరల్డ్ అనే సంస్థలు ఆర్థిక మరియు సాంకేతిక సహాయమును అందించాయి.

ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశ్యమైన "నీటిని పెంచు - నీటిని పంచు", అనే నినాదముతో ఈ సుస్థిర భూగర్భ జల యాజమాన్య కార్యక్రమమును మద్దివారి గొంది పంచాయితీ మరియు మసకవంక పల్లి పంచాయితీలలోని గ్రామాల్లో 2016 సంవత్సరము వరకు ప్రజల భాగస్వామ్యంతో అమలు చేయడం జరిగింది.

ఈ ప్రాజెక్టు అమలులో భాగంగా బోరు బావుల రీఛార్జ్, సూక్ష్మ నీటి పారుదల పద్ధతులు, విద్యుచ్ఛక్తి, ఫారం పాండ్ల నిర్మాణము, చెరువుల పూడిక తీత, చెరువు మట్టి తోలడం, మరియు విత్తనోత్పత్తి వంటి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో ఏర్పాటైన "పరస్పర సహాయ సహకార సంఘాల" ద్వారా అమలు చేయడం జరిగింది.

ఈ ప్రాజెక్ట్ అమలు జరిగిన గ్రామ పంచాయితీలలో త్రాగు నీరు మరియు సాగు నీరు గణనీయంగా పెరిగి అందరికి అందుబాటులోకి తీసుకొని రావడంలో మంచి సత్ఫలితాలను ఇవ్వడం జరిగినది.

ఈ సుస్థిర భూగర్భ జల యాజమాన్య ప్రాజెక్టు (సుగమ్) అమలు జరిగిన గ్రామ పంచాయితీల్లో వచ్చిన సత్ఫలితాల సంకలనమే

# ఈ పుస్తకము

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | విజయవంతమైన సి.ఓబులేసు రీఛార్జ్ బోర్ వెల్ | 1-4 |
| 2. | లో ఓల్టేజి సమస్య మా గ్రామంలో లేదు | 5-8 |
| 3. | సారవంతమైన బీడు భూములు | 9-11 |
| 4. | ఖాద్రీ జల నిధి మ్యాక్స్ (కమతం పల్లి) విజయ గాథ | 12-13 |
| 5. | మా గ్రామాలు ఆదర్శ గ్రామాలు | 14-17 |
| 6. | ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు - లాభదాయకమైన పంటలకు తోడ్పాటు | 18-20 |
| 7. | ఫారం పాండ్ క్రింద సాగుతో వ్యవసాయం బాగు | 21-23 |
| 8. | ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు - పంటలకు తోడ్పాటు | 24-25 |
| 9. | త్రాగు నీటి సమస్య మా గ్రామంలో లేనే లేదు | 26-28 |
| 10. | బిందు సేద్యం - అధిక దిగుబడులు సాధ్యం | 29-30 |
| 11. | చిట్టెడు విత్తనంతో పుట్టెడు కాసులు | 31-32 |
| 12. | బోరు బావిలో నీటి నిల్వ ద్వారా కలిగిన ప్రభావము | 33-34 |


## బోరు బావిలో నీటి నిల్వ ద్వారా కలిగిన ప్రభావము

నల్లమాడ మండలం పరిధిలోని మసకవంక పల్లిలో, జన జాగృతి సుగమ్ ప్రాజెక్ట్ తరుపున త్రాగునీరు - సాగునీరు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అసలే అనంతపురం కరువు జిల్లా, అందులోనూ పంటలు అన్నీ కూడా వర్షాధారిత పంటలు కావడం వలన రైతులు అందరూ కూడా పంటలు వేయడానికి వర్షాలప ఆధారపడినారు. అయితే కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో ఎక్కడ కూడా పంటలు వేడానికి అనువుగా వర్షాలు సక్రమంగా పడలేదు. దీని కారణంగా భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. వ్యవసాయం చేయడానికి రైతులు అప్పులు చేసి 550 నుండి 750 అడుగుల వరకూ బోర్లు వేసినా ఎలాంటి ఫలితం దక్కలేదు. దీని వల్ల రైతులు గ్రామాలలో కొద్ది సంఖ్యలో మాత్రమే వున్న కుంటలు, చెరువుల మీద ఆధారపడినా సరైన సమయంలో వర్షాలు కురువక పోవడంతో వాటి వల్ల కూడా ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. దీంతో నీటిని నిల్వ చేయడానికి వర్షాలు పడకపోవడం వలన రైతు కుటుంబాలు వలస వెళ్లి బ్రతుకు సాగించాల్సి వచ్చేది.





ఈ విషయాలన్నింటిని గమనించిన సంస్థలు భూగర్భ జాలలపై అధ్యయనం చేసి ఈ గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, బోర్లు వేసినా ఎటువంటి ప్రయోజనం వుండదని చెప్పారు. ఐ.ఐ.టి వారు కూడా పరిశోధన చేసి ఈ విషయాన్ని తెల్పి చెప్పడం జరిగింది. అంతే కాక ఈ విషయం గురించి రైతులకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరిగింది.

కట్టుబడి వుండే రైతులు మాత్రమే ముందుకు వస్తే వారికి సంస్థ సాయం చేస్తుంది అని జన జాగృతి సుగమ్ సంస్థ కో-ఆర్డినేటర్ శంకర్ గారు చెప్పడం జరిగింది. అపుడు మేము 18 మంది రైతులు ముందుకు వచ్చాము. ఆ 18 మందిలో నేను కూడా ఒక రైతుని. నేను ఈ సారి కొంచెం పెట్టుబడి సంస్థ వారు ఇస్తున్నారు గనుక చివరగా ఒకసారి పంట పెట్టి చూద్దామని నిర్ణయించుకొన్నాము.

సంస్థ వారు మేము వేసవి దుక్కలు దున్నినప్పటి నుండి మాకు కొన్ని సేంద్రియ వ్యవసాయంలోని పద్ధతుల గురించి మాకు తెలియ పరస్తూ శిక్షణలు ఇచ్చారు. అదే విధంగా పంట ఏ దశలో వున్నపుడు ఏ కషాయం పిచికారి చేస్తే పంటకు చీడపీడలు ఆశించకుండా మంచి దిగుబడి వస్తుంది అనే విషయాలు తెలియచేశారు. మేము కూడా వారు ఇచ్చిన సలహాలు, సూచనలు తప్పకుండా పాటించడం వలన ఆశించిన దిగుబడి కంటే అధిక దిగుబడి తీయగలిగాము. అయితే సంస్థ వారు మా వెంట వుండి మాకు అందించిన వారి అమూల్యమైన సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు మాకు ప్రోత్సాహాన్ని ఇవ్వడం వలన మంచి దిగుబడులు రావడం జరిగింది.

| ఖర్చులు | రూ. | ఆదాయం | రూ. |
|---|---|---|---|
| పొలం దున్నడానికి | 02,000/- | బస్తాలు 25x150 | |
| విత్తన ఖర్చు | 04,000/- | ఒక కిలో ధర 52/- | |
| విత్తడానికి | 01,000/- | 52x1050= | 54,600/- |
| కషాయాలు, ఎరువు | 02,500/- | | |
| ఇతర ఖర్చులు | 04,000/- | | |
| కలుపు తీయడానికి | 02,000/- | | |
| **మొత్తం ఖర్చులు** | **15,500/-** | **మొత్తం** | **54,600/-** |

**మొత్తం నిఖర ఆదాయం 38,300/-**

35 బస్తాలలో నా సొంతానికి 10 బస్తాలు తీసుకొని మిగితా బస్తాలు 5 మంది రైతులకు విత్తన కాయలుగా ఇచ్చాను.



## 1. విజయవంతమైన సి.ఓబులేసు రీఛార్జ్ బోర్ వెల్

2011లో మద్దివారి గొందిలోని పంచాయితీలో జన జాగృతి సుగమ్ ప్రాజెక్ట్ సర్వే చేయడం జరిగినది. ఆ సర్వేలో భాగంగా గ్రామంలో వున్న నీటి వనరులన్నీ సర్వే చేయగా, అందులో అధికంగా భూగర్భ జలాలు, అట్టడుగుకు పడిపోయినాయి. అంతే కాకుండా చెరువుల్లో, కుంటల్లో, విపరీతంగా పూడిక మట్టి పేరుకు పోయి స్టోరేజి కెపాసిటి చాలా తగ్గిపోయినది. దీనికి ముఖ్య కారణము వున్న చెరువులకు, తూములు పాడై పోవడం, కట్టలు డ్యామేజి కావడం, వర్షం నీరు చేరినా కొద్ది రోజులకే నీరు నిలువ వుండక పోవడం, బోరు బావుల్లోల్ల 450 నుండి 500 అడుగుల లోతు నీరు వుండటం, ఆ నీరు కూడా కొద్ది పాటి అంటే ఒకటిన్నర ఇంచి మాత్రమే నీళ్ళు వచ్చేవి. చిన్న రైతులు ఒక ఎకరా (లేక) పెద్ద రైతు అయితే 2 ఎకరాలు మాత్రమే పంటలు వేసే వారు. అందరూ రైతులు కూడా నీరు పార గట్టే పద్దతిలో పంటకు అందించేవారు.



అలాంటి పరిస్థితుల్లో జన జాగృతి సంస్థ త్రాగునీరు. సాగునీరు అందరికి అందేటట్లు సుగమ్ ప్రాజెక్టు ద్వారా రైతుల భాగస్వామ్యంతో ప్రణాళికలు తయారు చేసి అందులో భాగంగా ఎండిపోయిన బోరుబావులు గుర్తించడం జరిగింది. ప్రణాళికలలో భాగంగా ఫలితాలు బావులు రీఛార్జ్ చేయాలి, కుంటలు, చెరువులో పాడైపోయిన కుంటలకు చెరువులకు కట్ట నిర్మాణం పనులు చేపట్టాలి. దాని తర్వాత కుంటల్లో పూడిక తీసి సారవంతమైన మట్టిని పొలాలకు తరలించాలి. ఇవి అన్నియు చేపట్టినచో ప్రస్తుతం వున్న చెరువుల్లో నీళ్ళు చేరుతాయి. నీళ్ళు చేరడం వలన భూగర్భజలాలు పెరిగే దానికి అవకాశం వుంది అని సర్వే ప్రకారము ప్రణాళిక చేయడం జరిగినది. ఆ ప్రణాళిక ప్రకారంగా రెండు గ్రామాలలో వున్న చెరువులను, పునరిద్దరించడం వలన ప్రతి సంవత్సరం కుంటల్లో, చెరువుల్లో, నీరు పుష్కలంగా చేరి ఖరీఫ్, మరియు రబీలో కూడా అధిక పంటలు పండిస్తున్నారు. కుంటల్లో, స్టోరేజి కెపాసిటి కూడా బాగా పెరిగింది. అవేకాకుండా ఒక వినూత్న పద్ధతిలో రెండు గ్రామాల్లో 24 రీఛార్జ్ బోర్ వెల్స్ రీఛార్జ్ చేయడం జరిగినది. బోర్ వెల్ రీఛార్జ్ చేయు విధానం.

## వినూత్న బోరు బావి రీఛార్జ్ పద్ధతి :-

ప్రజలు ప్రధానంగా త్రాగు నీరు మరియు సాగు నీరు అవసరాల కోసం భూగర్భజలాల పై ఆధారపడటం వలన బోరు బావుల ద్వారా వినియోగం విపరీతంగా పెరిగింది. దీని వలన ఒకప్పుడు బాగా నీరు వచ్చే బోరు బావులు సైతం నీటి లభ్యత తగ్గిపోవడం వలన బావులు ఎండిపోవడం జరుగుతున్నది. రైతులు సాధారణంగా ఒక బోరు బావి విఫలమైనా లేక ఎండిపోయినా కొత్త బోరు బావి త్రవ్వడమే అనే ఉద్దేశంలోనే వుంటారు. కానీ ఇలా చేయడం వలన రైతులు ఆర్థికంగా నష్టపోయి అప్పుల్లో కూరుకొని, ఆత్మహత్యలు చేసుకొంటూ వుంటారు. ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు భూగర్భ జల పరి రక్షణకు మరియు సాంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణకు వర్షపు నీటిని సేకరించి చెరువుల్లో, కాలువల్లో నీటిని నిలువ చేయడం చెక్ డ్యాంలు నిర్మించడం, ఇంకుడు గుంతల నిర్మాణం మొదలగు సాంకేతిక పద్ధతులను రైతుల ద్వారా భాగస్వామ్య పద్ధతిలో చేయిస్తున్నారు. అడుగంటిన ప్రాంతాలలో కొత్త బోరు బావులను త్రవ్వకుండా ఎండిపోయిన మరియు తక్కువ నీరు ఇస్తున్న బోరు బావులను వర్షపు నీటితో రీఛార్జ్ చేయడాన్ని వినూత్న బోరు బావి రీఛార్జ్ పద్ధతి అంటారు. దీని వలన భూగర్భ జల మట్టాలను పెంచడంతో పాటు నీటి నాణ్యతను కూడ పెంచవచ్చు. సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటి అనే స్వచ్ఛంద సంస్థ అనంతపురం, వరంగల్ జిల్లాలోని ఆరు పంచాయితీల్లో ఈ విదానాన్ని ప్రజల భాగస్వామ్య పద్ధతిలో చేయించి భూగర్భ జలాలపై మంచి సత్ ఫలితాలను సాధించినారు.

## అవసరమైన వస్తు సామాగ్రి మరియు నిర్మాణ పద్ధతి :-

ఈ పద్ధతిలో రీఛార్జ్ కోసం అనువైన చోట బావిని ఎంచుకోవడం చాలా ప్రధానమైనది. బోరు బావి లోపల పొరలు, ఉపరితలంపై లభ్యమయ్యే వర్షపు నీటిని సంగ్రహించి, వేరే పొరల్లోకి మళ్లించే సామార్థ్యాన్ని కలిగి వుండాలి. గ్రామ నీటి వనరులను పరిశీలించి లేదా భూగర్భజాలాల అధ్యయనం ద్వారా రీఛార్జ్‌కి అనువైన బోరుబావిని ఎంపిక చేసుకోవాలి. వర్షపు నీటిని సేకరించుటకు అనువుగా, ఎగువున ఎక్కువ పరివాహక ప్రాంతం మరియు రీఛార్జ్ ప్రభావం, దిగువ భాగంలోని బోరు బావులపై వుండేటట్లు చూసుకోవాలి. బోరు బావి చుట్టూ 10x10x10 అడుగుల గుంతను తీసుకోవాలి. బోరు బావి కేసింగ్ పైపు మంచి పద్ధతిలో వుండాలి. కేసింగ్ పైపు పాడైతే మంచి నాణ్యత గల పి.వి.సి. పైపును అమర్చుకోవాలి. కేసింగ్ పైపును మారుస్తున్నపుడు బోరు బావి కూలిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. బోరు చుట్టూ రాళ్ళు మరియు గడ్డి మొక్కలు లేకుండా



# చిట్టెడు విత్తనంతో పుట్టెడు కాసులు

నా పేరు మిద్ది నారాయణ రెడ్డి, మాది అనంతపురం జిల్లా, కదిరి తాలూకా, గాండ్లపెంట మండలం, మద్దివారి గొంది పంచాయితీ పరిధిలో గల కమతం పల్లి గ్రామం.

మా కుటుంబంలో నేను, నా భార్య, ఇద్దరు పిల్లలు వున్నాము. మాకు సర్వే నెంబరు 196లో మూడు ఎకరాల పొలం వుంది. మా కుటుంబం మొత్తం వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తోంది. మేము ఇంతకు ముందు వేరుశెనగలో జె.ఎల్.-24, కె-6 రకము వేసేవాళ్లము. అయితే ఆ పంటలకు సకాలంలో వర్షాలు పడక చీడ పీడలు ఆశించి కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేది కాదు. ప్రతి సంవత్సరము అప్పు పెరుగుతూ పోవడం వలన డబ్బు ఇచ్చినవారు అప్పు చెల్లించాలంటూ వేధించడం జరిగేది. దీంతో నేను బెంగుళూరుకు వలస వెళ్లి జీవనం సాగించాలని నిర్ణయించుకొన్నాను.

ఒక రోజు జన జాగృతి సుగమ్ ప్రాజెక్టు కార్యకర్తలు మాగ్రామానికి వచ్చి రచ్చబండ దగ్గర మా ఊరి గ్రామస్తులతో ఒక సమావేశం ఏర్పాటు చేసినారు. ఆ సమావేశంలో సంస్థ వారు మాట్లాడుతూ మీ గ్రామంలో కొంత మంది రైతులకు అనంతవాణి అనే వేరుశెనగ కాయ రకము ఇస్తాము. ఈరకం తీసుకొనే రైతులు 40శాతం ఖర్చు భరించాలి, మిగితా 60శాతం సంస్థ భరిస్తుంది. అయితే రైతులు కొన్ని నిబంధనలకు కట్టుబడి వుండాలి. అదేమంటే వేరు శెనగ కాయలు తీసుకొన్న రైతులు పంట పండిన తరువాత పక్క దళారులకు అమ్మకుండా ఆ కాయలను ఆ గ్రామంలోని రైతులకు మంచి విత్తనంగా ఇవ్వాలి. ఈ నిబంధనకు





వారిని చూసి నేను కూడా నాకున్న భూమిని డ్రిప్ ద్వారా అయినా పంట సాగు చేయవచ్చునని ఆలోచించి 2014 సం.లో సంస్థ వారిని సంప్రదించి వారి సహాయంతో ఏ.పి.యం.ఐ.సి. ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా నాకు 2 ఎకరాలకు డ్రిప్ మంజూరు చేయడం జరిగింది. ప్రస్తుతం 2 ఎకరాలలో టమోటా, చామంతి, పంటలను డ్రిప్‌తో సాగు చేసినాను. డ్రిప్‌లో పంటలు పెట్టడం వలన ఈ సారి టమోటాలో అధిక దిగుబడి సాధించినాను. అంతా కూడా సేంద్రీయ పద్ధతులు పాటించినాను. డ్రిప్ మరియు పంట పెట్టడానికి 2 ఎకరాలకు రూ. 61,500/- దాకా ఖర్చు చేసినాను. ఖర్చులు పోను రూ. 1,21,000/- లాభము వచ్చింది. నేను నా కున్న నీటిలోనే 7 గంటల కరెంటుతో ఒక్క రోజులోనే రెండు ఎకరములు పంటకు నీరు అందించేవాడిని. ఇపుడు శ్రమ తగ్గింది, ఆదాయం పెరిగింది. ఈ ఆదాయం పెరగడం వలన నా కుమారుడు డిగ్రీ చేసి ఇంటి దగ్గరే వుండేవాడు. వాడిని పంటలో వచ్చిన ఆదాయంతో నా బిడ్డకు ఎం.బి.ఏ. చేయించాలని నిర్ణయించుకొన్నాను. ఈ డ్రిప్ వలన మా కుటుంబం ఆర్థికంగా బలపడడటం జరిగింది.

| ఖర్చులు | రూ. | ఆదాయం | రూ. |
|---|---|---|---|
| వ్యవసాయం కూలీలు | 0,05,000/- | 1వ కోత 20x500 | 0,12,500/- |
| డ్రిప్ | 0,15,000/- | 2వ కోత 50x600 | 0,30,000/- |
| ట్రెంచ్‌లు | 0,02,500/- | 3వ కోత 100x500 | 0,50,000/- |
| టమోటా నారు | 0,10,000/- | 4వ కోత 150x300 | 0,54,000/- |
| కూలీలు | 0,05,500/- | 5వ కోత 50x300 | 0,15,000/- |
| కాయలు కోయడం | 0,08,500/- | | |
| రవాణా | 0,15,000/- | | |
| **మొత్తం ఖర్చులు** | **0,61,500** | మొత్తం | **1,82,500/-** |

**నిఖర ఆదాయం 1,21,000/-**



శుభ్రం చేసుకోవాలి.

**నిర్మాణానికి అవసరమైన వస్తు సామాగ్రి:-**

1. కేసింగ్ పైపు మంచి స్థితిలో వున్న బోరు బావి
2. బోరు బావి చుట్టూ 10x10x10 అడుగుల గుంత
3. జె.సి.బి.ని సమకూర్చుకోవడం
4. డ్రిల్లింగ్ యంత్రం (కేసింగ్ పైపుకు రంధ్రాలు చేయుటకు) లేదా స్లాటెడ్ కేసింగ్ పైపు
5. నైలాన్ మెస్ / ఆక్వా మెష్
6. వివిధ పరిమానం (20యం.యం., 30 యం.యం., 40 యం.యం. గల గులక రాళ్ళు)
7. ఇసుక
8. ఐరన్ క్లాంపులు మరియు బోల్టులు
9. ఇటుకలు లేదా సైజు రాళ్ళు

**రీఛార్జ్ గుంత:-**

బోరు చుట్టూ 10 అడుగుల లోతు 10 అడుగుల వెడల్పు మరియు 10 అడుగుల పొడవు గల గుంతను జే.సి.బి. ఎర్త్ మూవర్ సహాయంతో త్రవ్వుకోవాలి. గుంతను త్రవ్విన తరువాత కేసింగ్ పైపు బోరు బావిలో పడిపోయే ప్రమాదం వుంది. కావున గుంత అడుగు భాగాన కేసింగ్ పైపును క్లాంపులతో బిగించి, కాంక్రీట్ చేసుకోవాలి. ఆ తర్వాత 40 యం.యం. కంకర, 20 యం.యం. కంకర, నైలాన్ మెష్ వేసి, ఆ పైన ఇసుక వేసి కప్పి వేయాలి. అలా చేయడం వలన వచ్చే వర్షపు నీరంతా రీఛార్జి బోర్ వెల్‌లోకి ఇంకి క్రింద వున్న బోరు బావుల్లో నీటి మట్టం పెరిగి, మంచి సత్ ఫలితాలు సాధించడం జరిగింది. ప్రస్తుతం ఆ బోరు బావుల క్రింద రెండు నుండి మూడు ఎకరాల దాకా వరి, వేరుశెనగ, టమోటా, మిర్చి పంటలు పండిస్తున్నారు. 2012-13లో చూసిన బోరు బావుల్లాగా తిరిగీ ముందు మాదిరిగానే నీళ్ళు వస్తున్నాయి. ఈ విధానాన్ని అవలంభించిన రైతులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఒక ప్రక్క గ్రామంలో వున్న చెరువు, కుంటల నిల్వ సామర్థ్యం పెంచడం వలన మరొక ప్రక్క రీఛార్జ్ బోర్ వెల్స్ చేసుకోవడం వలన మరొక ప్రక్క ఫారమ్ పాండ్ నిర్మించుకోవడం వలన కావల్సినంత నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, ఆ గ్రామంలో రీఛార్జ్ బోర్ వెల్స్‌లో అయితే రెండు

నుండి మూడు అడుగుల లోతులోనే నీళ్ళు వున్నాయి. సంస్థ ప్రతినిధులు మరియు కార్యకర్తలు ప్రతి గ్రామంలో వాటర్ లెవల్ ఇండికేటర్‌తో ప్రతి నెలా ఎన్ని అడుగుల్లో నీటి మట్టం వుందని, రైతులకు తెలియ చేయడం జరిగినది. 2011-12 మరియు 2015 సంవత్సరములలో చేసిన పనుల వల్ల గ్రామంలో త్రాగు నీటికి గాని, సాగు నీటికి గాని ఏ నాడు సమస్య ఏర్పడ లేదు అని ఆ గ్రామస్థులు తెలియ చేయడం జరిగినది.



## బిందు సేద్యం - అధిక దిగుబడులు సాధ్యం

నా పేరు డి. జయరామ్, నేను మద్దివారి గొంది కమతం పల్లి బి.సి. కాలనీలో కాపురం వుంటున్నాను. మాది మధ్య తరగతి కుటుంబం, మా కుటుంబంలో నాతో పాటు నలుగురు వున్నారు. నాకు 2.5 ఎకరాల పొలం వుంది, అక్కడ బోరు వేసినాను. అందులో 2 ఇంచీల నీళ్ళు పడినవి. అయితే రాను రాను భూగర్భ జలాలు అడుగంటి పోయినందు వలన ప్రస్తుతం 1 1/2 ఇంచి నీళ్ళు మాత్రమే వస్తున్నాయి. ఈ నీటితో వేరుశెనగ పంట పెట్టేవాడిని. ఆ రెండు ఎకరాలు పారడానికి కనీసం 4 రోజులు పట్టేవి. అయితే పంటలను కాపాడుకోవాలని శత విధాలా ప్రయత్నాలు చేసినాను. అయితే నీటి సమస్యవల్ల అరకొర పంట చేతికి వచ్చేది. ఎప్పుడు కూడా పెట్టిన పెట్టుబడి రాలేదు. ఎప్పుడూ వర్షాలు బాగా సరిగ్గా కురిస్తే అప్పుడే పంటలు చేతికందుతాయి. వర్షాలు పడితే నేను తీసుకొని వచ్చిన అప్పు అయినా తీరుతుంది అని అనుకొన్నాను. కానీ రోజూ వర్షం వచ్చినట్లు వరుణుడు ఆశ చూపిస్తున్నాడు. అయితే వర్షము పడనే లేదు. ఇంకా మనం ఇక్కడ వుండి ఏమి చేయాలనే ఆలోచనతో దిగులు పడ్డాను. మా మండలము చుట్టు ప్రక్కల వాళ్ళు రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్ ప్రాంతాలలో చెట్ల వ్యాపారం చేసి జీవిస్తున్నారు. నేను కూడా పోయి చెట్ల వ్యాపారం చేసి జీవనం సాగిద్దామని అనుకొన్నపుడు మా ఊరిలో జన జాగృతి సుగమ్ ప్రాజెక్టు సంస్థ రావడం జరిగింది. వారి ప్రోత్సాహంతో రైతులు ఇదివరకే స్ప్రింక్లర్‌లు అమర్చుకొని, తక్కువ నీటిలో ఎక్కువ పంటలు పెట్టి లాభాలు గడించటం ప్రారంభించారు. కొంత మందికి బిందు సేద్యంతో పంటు పండించేటట్లు సంస్థ వారు ప్రోత్సహిస్తున్నారు.





వుంచడం జరుగుతోంది.

మాకు వ్యవసాయంలో మెలకువలు నేర్పించి, స్ప్రింక్లర్లు, డ్రిప్పుల ద్వారా నీటిని పొదుపుగా వాడుకోవడం తెలిపి, మా గ్రామాల్లో భూగర్భ జలాలను పెంచడానికి ఎంతగానో కష్టపడుతూ మాకు సలహాలను, సూచనలను అందిస్తూ మా పంచాయితీలోని గ్రామలకు త్రాగానీటి సమస్యను పరిష్కరించిన సి.డబ్ల్యూ.ఎస్. వారికి, జన జాగృతి సంస్థ వారికి మా పంచాయితీ ప్రజల తరుపున మా సుగమ్ కమిటీ వారి తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నాము. ఇక ముందు కూడా మీరు మాకు మీ సహాయ సహకారాలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకొంటున్నాము. జనవరి నెల నుండి జూన్ నెల వరకు రూ. 20,000/- కమిటీ వారి దగ్గర వుంది. దీనిని భవిష్యత్తులో పంచాయితీ ప్రజల ఉపయోగాలకు ఖర్చు పెట్టాలని నిర్ణయించడం జరిగింది.

ఇట్లు
సుగమ్ కమిటీ సభ్యులు



## 2. లో ఓల్టేజి సమస్య మా గ్రామంలో లేదు

మద్దివారి గొంది, మసక వంక పల్లి గ్రామ పంచాయితీలలో 2011 నుండి 2013 వరకు కరెంటు సప్లై ఏ విధంగా వుంది అని సర్వే చేశాం. రెండు గ్రామ పంచాయితీలకు కలిపి 6 డి.టి.ఆర్.లు మాత్రమే వుండేవి. అరకొర సప్లై వచ్చేది, అంతే కాకుండా వున్న బోర్లు, మోటార్‌లు అన్నియూ కూడా కాలిపోయినట్లు సర్వేలో తేలింది. మోటర్లు లో ఓల్టేజితో కాలి పోయినప్పుడల్లా ఒక్క రైతుకు రూ. 4000 నుండి 5000 వరకు ఖర్చు వచ్చేది. అప్పుడు జన జాగృతి సంస్థ సుగమ్ ప్రాజెక్టు ద్వారా రెండు గ్రామ పంచాయితీల్లో 30 ప్యానల్ బోర్డులను రైతులకు ఇవ్వడం జరిగినది. ఆ ప్యానల్ బోర్డుల కెపాసిటిర్ వుంటుంది. ఆ కెపాసిటిర్ వున్న కొద్ది పాటి సప్లైని డౌన్ కాకుండా కంట్రోల్ చేసి మెయిన్ మోటారు కాలిపోకుండా వుండటానికి దోహదపడుతుంది. ఆ విధంగా కొంత కాలమునకు ప్రతి ఒక్క రైతు వీటిని చూసి సుమారు 30 మంది రైతులు వారి సొంత డబ్బులతో ప్యానల్ బోర్డులను అమర్చుకొన్నారు.



అంతటితో సరి పెట్టకుండా ఇంకా నాణ్యమైన కరెంటును అందించటానికి యనీర్జి ఎఫిస్సియెన్సి ద్వారా సి.డబ్లూ.ఎస్. సుగమ్ ప్రాజెక్టు ద్వారా ప్రత్యేకంగా కొంత బడ్జెట్‌ను కేటాయించడం జరిగినది. మొదటగా ఆ రెండు గ్రామ పంచాయితీలలో అక్రమ కనెక్షన్‌లు వలన ఏ.పి.యస్.పి.డి.సి.ఎల్. వారితో మా గ్రామంలో అధిక లోడు వల్ల కరెంటు సరిగా అందక మోటార్లు కాలి పోతున్నాయి. దీనితో పంటలు ఎండిపోవడం, మితి మీరిన ఖర్చులు రావడం జరుగుతోంది. అప్పుడు అదనపు ట్రాన్స్ ఫార్మర్‌లు ఏర్పాటు చేసే నాణ్యమైన కరెంటు అందుబాటులో వుండటమే గాక, పంట దిగుబడులు ఆశాజనకంగా కూడా వుంటాయి అని కొద్ది పాటి ఆలోచనతో పంచాయితీలలో వున్న అక్రమ కనెక్షన్‌లు అన్నియు కూడా అప్‌గ్రేడేషన్ చేయడం జరిగినది. ఏ రైతు కూడా అక్రమ కనెక్షన్ తీసుకోలేదు. అపుడు ఎనర్జీ ఎఫిస్సియెన్సి ద్వారా అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలనే కృత నిశ్చయంతో బోరు మోటార్లు వుండి ఆ బోరులో అందరూ రైతులకు

భాగస్వామ్యం వుంటే అలాంటి రైతులను గుర్తించి వారికి ఏ.పి.యస్.పి.డి.సి.ఎల్. వారితో ఎస్టిమేషన్ వేయించి ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ పెట్టడానికి అయ్యే ఖర్చులో రైతు వాటా 50 శాతం, సంస్థ వాటా 50 శాతం కలిపి డి.డి.లు తీయించి వెంటనే వాటిని రెగ్యులర్‌గా ఫాలో అప్ చేసి డి.టి.ఆర్.ను వచ్చేటట్లు సుగమ్ ప్రాజెక్టు సిబ్బంది స్పందించి రెండు గ్రామాలలో 25 ట్రాన్స్ ఫార్మర్‌లు ఏర్పాటు చేయడం జరిగినది. ఒక్కొక్క ట్రాన్స్ ఫార్మర్ క్రింద కనీసం 3 నుండి 6 మంది రైతులు భాగస్వామ్య పద్ధతిలో వున్నారు. డి.టి.ఆర్.కి అమర్చిన తరువాత ఆ రెండు గ్రామాలలో కరెంటు సమస్యలు రాలేదు. బోరు, మోటార్లు బర్నింగ్ కాలేదు. ప్రస్తుతం ప్రతి ఒక్క రైతుకు ఈ డి.టి.ఆర్. ఏర్పాటు చేయడం వలన డబ్బులు కూడా ఆదా అవుతున్నాయి.

అంతే కాక ఆ గ్రామంలో అందరు రైతులు కాలువల ద్వారా నీరు పారించి పంటలు సాగు చేసేవారు. ఆ నీటితో ఒక ఎకరా లేదా రెండు ఎకరాల దాకా, పంటలు పండించేవారు. కానీ ప్రతి రైతుకు 4 నుండి 5 ఎకరాల దాకా వుంది. సాంకేతికతను ఉపయోగించుకోనలేదు. అందరూ పాత నీటి యజమాన్య పద్ధతులనే అవలంభిస్తున్నారు. వీటితో వారి కుటుంబాలు రాను రాను చితికి పోయినాయి. అలాంటి పరిస్థితుల్లో జన జాగృతి సుగమ్ ప్రాజెక్టు తరుపున మైక్రో ఇరిగేషన్ క్రింద రైతులకు స్ప్రింక్లర్స్ మరియు డ్రిప్ పరికరాలు అందించాలని నిర్ణయించడం జరిగింది. అయిన వాటిపైన ఆ రెండు పంచాయితీలలో పెద్దగా అవగాహన లేదు. వాటిని ఏ విధంగా ప్రోత్సాహం చేయాలనే దానిపైన అనేక విధాలుగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, సూక్ష్మ నీటి యాజమాన్య కంపెనీలైన గోదావరి కంపెనీ, నెటాఫిమ్ ఇ.పి.సి., మహేంద్ర, కోఠారి సంస్థల నుండి ఎ.పి.యం.ఐ.పి., మరియు కంపెనీ ప్రతినిధులు అందరూ వచ్చి ఎల్.సి.డి. ద్వారా వారికి ప్రజంటేషన్ ద్వారా డెమో చేయించడం జరిగింది. దీని వలన రెండు గ్రామ పంచాయితీలను కలిపి 383 మంది రైతులకు ముందుకు రావడం జరిగింది. దీనిలో భాగంగా కూడా స్ప్రింక్లర్స్ యూనిట్స్ 101 మందికి, ఎ.పి.యం.ఐ.పి. నుండి డ్రిపస పరికరాలు



లేని వారి సంఖ్యే చాలా ఎక్కువ.

ఒక రోజు సుగమ్ కమిటీ వారు మీటింగ్‌లో ఈ విషయాన్ని జన జాగృతి సంస్థ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వారు వెంటనే స్పందించి చేతి పంపులలోని నీటి నాణ్యతను పరీక్ష చేయించారు. ఆ నీరు ఫ్లోరైడ్‌తో కూడి వుందని త్రాగడానికి పనికి ఏమాత్రం రావని పరీక్షలో తేలింది. దీనితో జన జాగృతి సంస్థ వారు, సుగమ్ కమిటీ వారు కలిసి మాట్లాడి ఈ పంచాయితీలో త్రాగునీటి సమస్యను ఏ విధంగా నైనా పరిష్కరించాలని ఒక రోజు గ్రామ సభను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలతో చర్చించారు.

దీనిలో భాగంగా ఆర్.ఓ. ప్లాంట్‌ను స్థాపించాలని ప్రజలతో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని సి.డబ్ల్యూ.ఎస్ వారకి కూడా జన జాగృతి సంస్థ వారు తెలియ పరిచినారు. దానికి వారు కూడా ఒప్పుకొన్నారు. అయితే ఆర్.ఓ. ప్లాంట్‌ను స్థాపించాలంటే నీరే, షెడ్‌లాంటివి వుండాలని మాట్లాడగా సుగమ్ కమిటీ ప్రెసిడెంట్ అయిన యస్. రామ మోహన్ రెడ్డి గారు స్పందించి మా పంచాయితీలో ప్రజలందిరికి త్రాగు నీరు అందుతాయంలే నీరు మరియు షెడ్ తాను ఉచితంగా ఇస్తానని ముందుకు వచ్చారు. దీనితో గ్రామ ప్రజలు అందరూ సంతోషించినారు.

2013, జనవరి 5వ తేదిన ఆర్.ఓ. ప్లాంట్‌ను సంస్థ మరియు ప్రజలు ప్రారంభించారు. దీని కోసం 2,05,000/-రూపాయలను ఖర్చు చేశారు. ఇప్పుడు ఒక్కొక్క క్యానుకు రూ. 3/- ధరకు మాత్రమే నిర్ణయించి గ్రామంలోనే అందిస్తున్నారు. రోజుకు 100 కుటుంబాలకు పైగా నీటిని వినియోగించుకొంటూ చాలా సంతోషంగా వున్నారు.

ఆర్.ఓ. ప్లాంటు ఏర్పాటుకు అయిన ఖర్చు :-

మిషనరీ, డ్రమ్ మరియు ఇతర సామాగ్రికి అయిన ఖర్చు రూ. 2,17,400/- ఒక రోజుకు దీని ద్వారా వచ్చే ఆదాయం 100x3=300/- ఇలా నెలకు రూ. 18,000/- రూపాయల ఆదాయం వస్తుంది. దీని నుండి రూ. 2,500/- దాన్ని పరిరక్షిస్తున్న మనిషికి నెల జీతంగా ఇస్తున్నారు. దీనితో పాటు నెలకు కెమికల్ మరియు కరెంటు బిల్ల్ రూ. 5,000/- వస్తున్నది. ఈరెండు ఖర్చులు పోను మిగిలిన డబ్బుని కమిటీ ఆధ్వర్యంలోనే

# త్రాగు నీటి సమస్య మా గ్రామంలో లేనే లేదు

మాది అనంతపురం జిల్లా నల్లమాడ మండలం, మసకవంక పల్లి పంచాయితీ, మాకు జన జాగృతి సంస్థతో దాదాపు 5 సం.ల అనుబంధం వుంది. మొదటగా జన జాగృతి సంస్థ సి.డబ్ల్యూ.ఎస్. వారి సహకారంతో పి.ఆర్.ఐ. ప్రోగ్రాంతో మా పంచాయితీలో అడుగు పెట్టి మా పంచాయితీని ఆదర్శ పంచాయితీగా రూపు దిద్దాలని మాలో ఉత్సాహాన్ని పెంచింది.

తరువాత అదే సి.డబ్ల్యూ.ఎస్. వారి సహకారంతో “సుగమ్” అనే ప్రోగ్రాం ద్వారా జన జాగృతి సంస్థ మాకు మరింత దగ్గరయ్యింది. ఈ ప్రోగ్రాం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవడంలో మెలకువలతో పాటు బిందు సేద్యం, తుంపర పద్ధతుల ద్వారా నీటిని ఆదా చేస్తూ, తక్కువ నీటిని ఉపయోగిస్తూ పంటలను పండించుకోవడంలో సంస్థ మా పంచాయితీలోని రైతులకు సలహాలను, సూచనలను అందిస్తూ వ్యవసాయంలో అధిక దిగుబడులను సాధించేలా తోడ్పాటు అందిస్తుంది.





మా పంచాయితీలో ఉన్న నీరు త్రాగడానికి ఏ మాత్రం ఉపయోగించకుండా చాలా ఉప్పగా వుండేవి. ప్రజలు ఆ నీటిని త్రాగడానికి చాలా ఇబ్బందులు పడేవారు. మా పంచాయితీలో మొత్తం 650 కుటుంబాలు జీవిస్తున్నాయి. బాగా డబ్బు వున్నవారు, నల్లమాడ నుండి మినరల్ వాటర్ క్యాన్‌లు తెప్పించుకొని త్రాగేవారు. ఒక్కొక్క క్యాన్‌కు రూ. 15/- చెల్లించేవారు. కానీ డబ్బు లేనివారు ఉప్పునీరే త్రాగేవారు. మా గ్రామంలో మినరల్ వాటర్ క్యాన్‌లు తెప్పించుకొనే స్థోమత



356 మంజూరు చేయడం జరిగినాయి.

అప్పటి నుండి రైతులు ఒక్క సెంటు కూడా బీడు లేకుండా 2 నుండి 3 కిలోమీటర్ల వరకు స్ప్రింక్లర్ పైపులు ఏర్పాటు చేసి పంటలు సాగు చేసి అధిక పంటలు పండించినారు. దీంతో వారి జీవన విధానం మెరుగు పడింది. ఆ తర్వాత ఒక్క రైతు పంట కూడా ఎండిపోలేదు. ఎందుకంటే ఆ గ్రామాలలో నీలం భాగస్వామ్య గ్రూపులు 111 వున్నవి. అందులో రైతులు 465 మంది వున్నారు. ఆ గ్రామ కట్టుబాట్ల ప్రకారంగా ఏ ఒక్క రైతు పొలం ఎండకూడదు, అలా ఎండి పోతే పక్క రైతు బోరు నుండి నీళ్ళు ఇచ్చేటట్లు గ్రూపులుగా ఏర్పడి రైతులందరూ ఏ ప్రాంతానికి గాని వలస వెళ్ళడం లేదు. వర్షాధార రైతులకు కూడా వర్షాకాలంలో ఒక్క పదును తక్కువై పంటలు ఎండిపోయే తరుణంలో వారికి కూడా బోరు వున్న రైతులు పొలాలకు నీళ్ళు అందించి ఆ పంటలను వాడిపోకుండా తడిచ్చి పంటను కాపాడారు. అలా కట్టుబాట్లు వున్న గ్రామాలు ఆ మండాలలకే పరిమితం కాకుండా జిల్లాలో, మిగితా గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇలాంటి గ్రామాలను చాలా మంది రైతులు క్షేత్ర సందర్శనకు వచ్చి ఇక్కడ పాటించిన కట్టుబాట్లతో వారి గ్రామాలను కూడా ప్రగతి పథకంలో నడిపిస్తున్నాయి. అంతే కాకుండా గ్రామంలో వున్న ఉమ్మడి వనరులను కూడా కాపాడుతున్నారు. ఎవరు కూడా కొండలకు నిప్పు పెట్టరు, కలప రవాణా చేయరు, కలపను కూడా వాడుకోరు. అందరికీ కూడా వంట గ్యాస్ అందుబాటులో వుండి, కట్టెలు కొట్టుకొని వచ్చి వంట చేయరు. గ్రామంలో ప్రజలు ఏమి జరిగినా పోలీస్ స్టేషన్‌కు వెళ్ళరు. గ్రామ కట్టుబాట్లతోనే వాటిని పరిష్కరించుకొంటారు. ప్రతి ఒక్క కుటుంబంలోను వారి పిల్లలను విద్య, వైద్యపరంగా తగు జాగ్రత్తలు తీసుకొంటారు. ఉన్నత చదువులను చదివిస్తున్నారు. ఈ విధంగా జీవన ప్రమాణాలు పెంపొందించడానికి జన జాగృతి సుగమ్ డిపార్ట్‌మెంట్ చాలా ప్రోత్సాహం అందించిది. వారు ఆ గ్రామాల్లో తినే తిండి గింజలు నుండి అన్ని కూడా గ్రామంలోనే సమకూర్చుకొంటారు. తిండి గింజలకు

కొదవ లేదు. ఈ గ్రామాలను విత్తన వృద్ధి గ్రామాలుగా గవర్నమెంట్ ఎంపిక చేసింది. అందులో భాగంగా రైతులందరూ ఆ గ్రామంలో పండిన పంటలను యం.వి.కె.ల ద్వారా కొనుగోలు చేసి, ఇతర ప్రాంతాలకు వెళ్ళి వేరు శెనగ, కంది, వరి వంటి విత్తన గింజలను గ్రామానికి సరిపడేటట్లు విత్తన ప్రణాళికలు తయారు చేసుకొనే స్థాయికి ఎదిగారు. ఇంత కన్నా ఈ గ్రామాలకు ఇంకేమి కావాలి. ఇంటి పన్ను, నీటి పన్ను, క్రమం తప్ప కుండా చెల్లించి ప్రతి సంవత్సరము గ్రామ పంచాయితీకి ఆదాయం వచ్చేటట్లు అందరూ తోడ్పడుతున్నారు.



వేరు శెనగ పంట :: 3 ఎకరములు

| ఖర్చులు | రూ | ఆదాయము | రూ |
|---|---|---|---|
| వ్యవసాయం | 07,500/- | దిగుబడి 18x3=54 | 1,18,800/- |
| కూలీలు | 06,500/- | (బస్తా విలువ 2,200) | |
| విత్తనములు | 18,500/- | | |
| **మొత్తం ఖర్చులు** | **32,500/-** | **మొత్తం** | **1,18,800/-** |

**నికర ఆదాయం 86,300/-**

**టమోటా పంట :: 3 ఎకరాలు**

| ఖర్చులు | రూ | ఆదాయము | రూ |
|---|---|---|---|
| వ్యవసాయం | 18,250/- | 1వ కోత 75x600 | 0,45,000/- |
| కూలీలు, కలుపు | 25,500/- | 2వ కోత 150x500 | 0,75,000/- |
| మొత్తం ఖర్చు | 05,500/- | 3వ కోత 350x450 | 1,53,000/- |
| | | 4వ కోత 200x350 | 0,70,000/- |
| | | 5వ కోత 150x300 | 0,45,000/- |
| **మొత్తం ఖర్చులు** | **49,250/-** | **మొత్తం** | **3,88,500/-** |

**నిఖర ఆదాయం 3,39,250/-**

**వంగ పంట :: 1 ఎకరా**

| ఖర్చులు | రూ. | ఆదాయము | రూ. |
|---|---|---|---|
| వ్యవసాయం | 0,08,500/- | 1వ కోత 55x400 | 0,22,000/- |
| మొక్కలు | 0,07,500/- | 2వ కోత 85x400 | 0,34,000/- |
| కలుపు | 0,08,500/- | 3వ కోత 100x400 | 0,40,000/- |
| పంట పండటానికి | 0,15,500/- | 4వ కోత 150x350 | 0,52,500/- |
| | | 5వ కోత 100x300 | 0,30,000/- |
| **మొత్తం ఖర్చులు** | **0,40,000/-** | **మొత్తం** | **1,78,000/-** |

**నిఖర ఆదాయం 1,38,000/-**

| | |
|---|---|
| **వేరు శెనగ పంట ఆదాయం** | **0,86,300/-** |
| **టమోటా పంట ఆదాయం** | **3,39,250/-** |
| **వంగ పంట ఆదాయం** | **1,38,000/-** |
| **మొతత్తం ఆదాయం** | **5,63,550/-** |

## ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు - పంటలకు తోడ్పాటు

నా పేరు ఈశ్వరయ్య, మాది నల్లమాడ మండలం, మసకవంక పల్లి. మా కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు, మేము అంతా కలిసి ఉమ్మడిగానే జీవిస్తున్నాము. మాది వ్యవసాయ కుటుంబం, మాకు పూర్వం 14 ఎకరాలు కోడా బావి క్రింద సాగులో వుంది. కానీ రాను రాను మొత్తం విస్తీర్ణం అంతా సాగులోనికి రాలేదు. అయితే 2014 సంవత్సరంలో జన జాగృతి సుగమ్ ప్రాజెక్టు వారు మా గ్రామంలో చాలా మంది రైతులకు బావుల్లో పూడిక తీసుకోవడానికి ఒక్కొక్కరికి రూ. 12,000/- చొప్పున ఇచ్చేవారు. అలాంటి పరిస్థితుల్లో మా బావిని కూడా పూడిక తీసుకోవాలని నాకు ఆలోచన కలిగింది. నేను బావిలో పూడిక మట్టిని తీయించి, ఆ మట్టిని పొలాలకు తోలుకోవాలని నిర్ణయించుకొని సంస్థ వారిని సంప్రదించినాను. అప్పుడు సంస్థ వారు బావిలో పూడిక తీయడానికి నాకు అవకాశం కల్పించారు. అయితే పూడిక తీయక ముందు 3 ఎకరాల దాకా బావి నుండి నీళ్ళు పారేవి. అపుడే 1 ఎకరా వరి, 1 ఎకరా టమోటా, 1 ఎకరా వేరు శెనగ పంటలు పెట్టేవాడిని. బావిలో 2 మీటర్ల దాకా పూడి పోయిన పూడిక మట్టిని తొలగించాకా సుమారు 65 ట్రాక్టర్ల మట్టిని ప్రాజెక్టు వారి సహాయంతో నా పొలానికి తోలుకొన్నాను. అయితే ఆ బావిలో ఈ సారి ముందుగానే పడిన వర్షాలకు బాగా నీరు రావడం, దాంతో ఆ బావిలో ప్రస్తుతం నీటి మట్టం 6 మీటర్ల దాకా పెరిగింది. ఈ సారి 2015లో కరువు పరిస్థితుల్లో బావిలో నీటితో 7 ఎకరాల సాగు చేసినాము. అంతే కాకుండా పంటలు కూడా బాగా దిగుబడి వచ్చింది. ఈ బావి క్రింద వేరు శెనగ 3 ఎకరాలు, టమోటా 3 ఎకరాలు, వంగ 1 ఎకరములో వేయడం జరిగింది.



## 3. సారవంతమైన బీడు భూములు

మసకవంక పల్లి, మద్దివారి గొంది రెండు పంచాయితీలలో చాలా వరకు రైతులు రసాయనిక మందులను వాడి పొలాలకు వేయడం జరిగినది. రసాయనిక ఎరువులు, పురుగు మందులు అధికంగా వాడటం వలన భూమి గుల్లబారి పోయి పెట్టిన పంటలు చేతికందక అన్నదాతలు అప్పుల ఊబిలోనికి కూరుకుపోతున్నారు. ఎంత చెప్పినను అదే పద్ధతులు పాటిస్తున్నారు. పూర్వపు పద్ధతులను అంటే చెరువు మట్టి, ఆకు ఎరువులు, దిబ్బ ఎరువులు వాడటం లేదు. అవి వాడాలంటే గ్రామాలలో వనరులు లేవు, అంతేకాకా పశుపోషణ కూడా కనుమరుగయ్యింది. వర్షాలు సక్రమంగా కురవనందున ఏటా కరువు వచ్చి ఉన్న పశువులు అమ్ముకోవడం జరిగింది. ఇంకెక్కడ దిబ్బ ఎరువులు వేసి పండించేది. ఒక వేల అప్పులు వేసి పాడి పశువులను కొనుకొన్నా పశుగ్రాసం కొరత. అలాంటి పరిస్థితుల్లో వున్నపుడు జన జాగృతి సుగమ్ ప్రాజెక్టు తరుపున చెరువులు పునరుద్ధరణ చేసి వాటిలో వున్న పూడిక మట్టిని రైతుల పొలాలకు తరలించాలని ఒక ఆలోచనతో రైతులతో సమావేశాలు నిర్వహించడం జరిగింది. సేంద్రియం వైపు నడిపించాలని రైతులతో



చర్చించడం జరిగినది. అప్పుడు ఆ గ్రామంలో ఎన్ని చెరువులు, ఎన్ని కుంటలు వున్నాయి. ఆ కుంటల్లో పూడిక మట్టిని తీసి రైతు పొలాలకు తరలిస్తే మంచిదా, లేక చౌడు మట్టి ఏమైనా వుందా అని గ్రామంలో వున్న నీటి వనరులను పరిశీలించి ఒక నివేదిక తయారు చేయడం జరిగింది. ఆ నివేదికల ఆధారంగా రెండు గ్రామాలలో వున్న చెరువులు, కుంటలను అధ్యయనం చేసి, ఎంత మంది రైతులకు ఎంత మట్టిని తయారు చేయవచ్చు ని ఒక ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది. అయితే రెండు పంచాయితీలలో 354 మంది రైతులు, వారి పొలాలకు మట్టి తోలుకొంటాము అని ముందుకు రావడం జరిగింది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో 1 కిలోమీటరు దూరం నుండి మట్టి తీసి రైతుల పొలాలకు

తరలించాలన్నా కనీసం 450 నుండి 500 దాకా ఖర్చు వస్తుంది. ఇంత ఖర్చు రైతులు భరించలేరు. ప్రాజెక్టు భరించలేదు, ఇంకెట్లా చేయాలి అని గ్రామస్తులను సమీకరించి జన జాగృతి సుగమ్ ప్రాజెక్టు వారు సమీకరించి వారితో మాట్లాడి 50శాతం ప్రాజెక్టు భరిస్తుంది, 50శాతం రైతులు భరించాల్సి వస్తుంది, అని రైతు సమావేశాల్లో చెప్పడం జరిగింది. అప్పుడు రైతులందరు అంగీకరించినారు. ఇక అప్పుడు ప్రాజెక్టు ఏమి చేయాలి, ప్రజలు ఏమి చేసుకోవాలి అని చర్చించడం జరిగింది.

ప్రజలు వారి పొలాలకు మట్టి తోలుకోవాలంటే వాళ్ళు ట్రాక్టరును పెట్టి వారి పొలాలకు తరలించాలి. ప్రాజెక్టు నుండి జె.సి.బి.తో మట్టిని ట్రాక్టరుకు లోడ్ చేస్తుంది. జె.సి.బి బాడుగ అంతా ప్రాజెక్టు భరిస్తుంది. రైతులు మాత్రం ట్రాక్టర్లను సమకూర్చుకోవాలి అని చెప్పడంతో దానికి అందరూ అంగీకరించడం, ఆ విధంగా రెండు గ్రామ పంచాయితీల్లో 354 మంది రైతుల పొలాలకు ఒక్క రైతుకు 2 ఎకరాలు చొప్పున ఒక ఎకరానికి 50 ట్రాక్టర్ల లోడ్ల మట్టిని మొత్తం 17,700ల ట్రాక్టర్ల మట్టిని రైతుల పొలాలకు తరలించడం జరిగింది. మట్టి తోలిన రైతు పొలాలో వేరు శెనగ, కంది, పంటలు సాగు చేసినారు. వేరు శెనగ పంట ఎకరాకు 15 మూటలు దాకా దిగుబడి సాధించడం జరిగింది. కంది 1 ఎకరాకు 8 క్వింటాళ్ళ దాకా దిగుబడి వచ్చింది. మట్టి తోలిన రైతు పొలాలల్లో ఒక్క పదును వర్షం తక్కువైనా మంచి దిగుబడి వచ్చింది. ఎందుకనగా మట్టి తోలిన భూముల్లో తేమశాతం అధికంగా వుండటం వలన పంట ఎండి పోకుండా వుండేది. దానితో పాటు వర్షాలు కూడా సకాలంలో కురవడంతో మంచి దిగుబడులు సాధించాము అని రైతులు ఆనందం వ్యక్తం చేసినారు. వేరు శెనగ, కంది పంటలు మాత్రమే కాకుండా వరి సాగు కూడా విస్తారంగా సాగు చేసినారు. పప్పు ధాన్యాలను కూడా అధికంగా పండించినారు. వారి అవసరాలకు పోను మిగితా గ్రామంలోనే వున్న రైతులకు అమ్ముకోవడం జరిగింది. ఇదే కాకుండా భూమి సారవంతముగా మారింది. రైతులు 3 సం.ల దాకా ఎలాంటి రసాయనిక ఎరువులు వాడనవసరం లేదు. ఆ ఎరువులు వేయాలన్న ఆలోచనలే లేదు.



రూ. 2,000/- మ్యాక్స్‌కు కట్టాను. ఇటా మొత్తం పని పూర్తి చేసుకొన్నాను. అంతే కాకుండా ఇప్పుడు చుట్టూ నా ప్లాన్ ప్రకారంగా రివిట్ మొంట్ కట్టుకొన్నాను. దీంతో పాటే నీళ్ళు వచ్చి వెళ్ళి పోయే దానికి అవుట్ లెట్ ఇన్ లెట్ కూడా పెట్టుకొన్నాను. ఎంత వర్షం వచ్చినా ఫారం పాండ్స్‌లోనికి మట్టి మాత్రం రాదు. మరొక ప్రక్క డ్రైనేజి లైను తీసుకొని ఒక వైపే నీరు వచ్చే దానికి మార్గం ఏర్పరచుకొని దాని గుండా వచ్చేటట్లు చేసుకొన్నాను. అప్పటి నుండి ఎంత వర్షం వచ్చినా ఫారం పాండ్ నిర్మాణం చెక్కు చెదరడం లేదు. ఇప్పుడు రెండు ఎకరాలలో వున్న మామిడి మొక్కలకు నీరు సంపూర్ణంగా లభ్యమవుతూ వున్నాయి. అప్పటి నుండి ఇప్పటి వరకు ఒక చెట్టు కూడా ఎండి పోలేదు. నా శ్రమను చూసిన అధికారులు నా పొలాన్ని చూసి శభాష్ రామప్ప అని అందరూ మెచ్చుకొన్నారు. అప్పుడు నేను ఇది నా కృషి కాదు, జన జాగృతి సుగమ్ ప్రాజెక్ట్ వారి ఆర్థిక సహాయంతో ఈ రోజు నేను చాలా ఆనందంగా ఉన్నాను. ఇప్పుడు నేను నా మొక్కలను కన్నబిడ్డల్లా చూసుకొంటున్నాను. ఇంత కన్నా సంతోషం నా జీవితంలో నేన్నెడూ అనుభవించలేదు.

ఫారం పాండ్స్‌లో నీళ్ళు సమృద్ధిగా వున్నందున 9 రకాల నవ ధాన్యాల పంటను సాగు చేసినాను. మామిడి చెట్ల మధ్యలో అంతర పంటలైన కంది, అలసంద, అనప, గోరు చిక్కుడు, పెసర, టమోట, బెండ, బీన్స్, ఆముదం, నువ్వులు, జొన్నలు మొదలగు పలు పంటలకు కూడా ఫారం పాండ్స్ నుండి నీరు అందిస్తూ అధిక లాభం గడిస్తున్నాను అని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాను.

ఇట్లు
పి. రామప్ప
మాలప్పగారి పల్లి

అప్పు చేసి తీసుకొని పూడిక తీసివేస్తే ఆ అప్పు ఎట్లా తీర్చేది అని అనుకొనే సమయంలో జన జాగృతి సుగమం ప్రాజెక్ట్ వారు మా గ్రామంలో ఇంతకు మునుపు ఈ.జి.యస్. క్రింద తీయించిన ఫారం పాండ్స్‌ను పునరుద్ధరణ చేయిస్తాము అని చెప్పినారు. ఒక్కొక్క ఫారం పాండ్ 10x10x2 కొలతలతో పునరుద్ధరణ రైతు పొలంలోనే వుండినట్లైతే వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని చెప్పడం జరిగింది. ఒక్కొక్క ఫారం పాండ్ పునరుద్ధరణ చేయడానికి సంస్థ రూ. 12,000 లు ఇస్తుంది. రైతు రూ. 2,000 లు సాయి జల నిధి మ్యాక్స్‌లో జమ చేయాలని ప్రాజెక్ట్ వారు చెప్పడం జరిగింది. అయితే రూ. 12,000/- తిరిగి కట్టనవసరం లేదన్నారు. ఇంతకన్నా రైతులకు ఇంకేమి కావాలని అనుకొన్నాను. కానీ రూ. 2,000/- మ్యాక్స్‌లో కట్టడానికి కూడా అప్పు చేయాల్సిందిగా, అప్పు ఎవరు ఇస్తారని ఇంకో ప్రక్కన ఆవేదన. ఇలా చాలా ప్రయత్నాలు చేసినాను.





రెండు వేలు కూడా పుట్టడం కష్టంగా వుంది, ఆ విషయాన్ని మ్యాక్స్ డైరెక్టర్‌తో చెప్పుకొన్నాను. అపుడు వాళ్ళు ముందుగా నీవు ఫారం పాండ్స్‌లో వున్న పూడిక మట్టిని తీసివేస్తే అపుడు పరిశీలించి నీకు రూ. 5,000/- లు అడ్వాన్స్ యిస్తామని చెప్పగా నా కుటుంబ సభ్యులతో కలిసి 5 రోజులు కష్టపడి పేరుకు పోయిన మట్టిని తీసివేయడం జరిగింది. ఆ తర్వాత సాయి జల నిధి మ్యాక్స్ వారు వెంటనే నా ఫారం పాండ్స్‌ను పరిశీలించి, నాకు రూ. 5,000/- ఇవ్వడం జరిగింది. ఆ అయిదు వేల రూపాయలలో మూడు వేల రూపాయలతో 10 ట్రాక్టర్ల రాళ్ళు తోలు కొన్నాను. మిగిలిన



పురుగు మందుల వ్యయం చాలా తగ్గింది. అవసరాన్ని బట్టి పంట పొలాలకు చీడ పీడలు ఆసిస్తే గ్రామంలో దొరికే వనరులతోనే పిచికారి చేసుకొంటాం. అప్పుడప్పుడు ప్రతి పంటకి ఒక ఎకరానికి 5శాతం వేసుకొని కలిపి ఆకుముడత, పేనుబంక, పచ్చపురుగు ఇలాంటి చీడపీడలను కూడా అరికట్టాము అని రైతులు చెప్పడం జరిగింది. రాను రాను ఈ సారి పంటల విస్తీర్ణం పెరిగింది. ప్రభుత్వం వారు ఆ గ్రామ విత్తనోత్పత్తి గ్రామంగా ఎంపిక చేసినారు. ప్రస్తుతం గ్రామానికి సరిపడ విత్తనం అందుబాటులో వుంది. ఇప్పుడు ఈ గ్రామాల్లో రైతులు చాలా ఆనందంగా వున్నారు.

## ఖాద్రీ జల నిధి మ్యాక్స్ (కమతం పల్లి) విజయ గాథ

గాండ్ల పెంట మండలం పరిధిలో గల మద్దివారి గొందిలో ఖాద్రీ జల నిధి మ్యాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా నల్లమాడ మండలం పరిధిలో గల మసకవంక పల్లిలో సాయి జలనిధి మ్యాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రెండు మ్యాక్స్‌ల డైరక్టర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఇందులో సుమారు 350 మంది సభ్యులు చేరారు. ఒక్కొక్కరి సభ్యత్వం రూ. 1,100/-లు చొప్పున 350 మందిని దాదాపు రూ. 3,85,000/- వుంది. ఇందులో స్త్రీలు, పురుషులు సమానం గానే మెంబర్ షిప్ కట్టుకొంటున్నారు. ఈ విధంగా రెండు గ్రామ పంచాయితీల్లో ఈ పద్ధతి కొనసాగుతూ వుంది. పైన తెలిపిన రూ. 3,85,000/-లకు తోడు సి.డబ్ల్యూ.యస్. సుగమ్ ప్రాజెక్టు నుండి రూ. 6,60,000/- దాకా గ్రాంటు కాగా, రెండు మ్యాకస్లలకు ఇవ్వడం జరిగింది. దీనిలో రైతులకు లోన్లు ఇవ్వడం, తిరిగి కట్టుకోవడం జరిగింది. లోన్లు కూడా రైతులకు ఇచ్చేటప్పుడు నీటి అవసరాలకు మాత్రమే ఉపయోగించుకోవాలి, అంటే డ్రిప్స్‌లు, స్ప్రింక్లర్స్, రీఛార్జ్ వెల్స్, ఫారం పాండ్లు, వ్యవసాయం లోన్లు, అని తక్కువ వడ్డీతో మాత్రమే రైతులకు ఇవ్వడం, అది మరల ప్రతి నెలా కంతు మరియు వడ్డీతో తిరిగి చెల్లించడం జరిగింది. రాను రాను మ్యాకస్లలో సభ్యుల వాటా పెరుగుతూ వచ్చింది. పొదుపు





కార్యక్రమాల మ్యాక్స్‌లో అవలంభిస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలోనే అప్పు దొరుకుతున్నది. సభ్యులు ఎవరు కూడా వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అప్పు



## ఫారం పాండ్ క్రింద సాగుతో వ్యవసాయం బాగు

నా పేరు రామప్ప, మాది మసకవంక పల్లి, నాకు మా గ్రామ పంచాయితీలోని మాలప్పగారి పల్లిలో 2 ఎకరాల పొలం వుంది. అందులో ఉపాది హామి క్రింద 80 మామిడి మొక్కలు ప్రభుత్వం వారు ఇవ్వడం జరిగింది. నేను నాటిన రెండు లేక మూడు నెలల వరకు నీరు పట్టడం, ఇవ్వడం జరిగింది, కానీ రాను రాను నీటి సమస్య ఎక్కువైంది, అపుడు బోరు వేయాలంటే నాకు అంత ఆర్థిక స్థోమత లేదు, ఎస్.సి. కార్పోరేషన్ ద్వారా వేయించాలన్నా చుట్టు ప్రక్కల రైతులు (ఎస్.సి. రైతులు) లేరు. ప్రభుత్వం ఇచ్చింది కదా అని సంబరపడి రెండు ఎకరాలలో మామిడి చెట్లు నాటుకొన్న సంబరం సంకలుకెక్కింది, చివరికి అవి ఎండిపోయే పరిస్థితి వచ్చేసరికి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. అపుడు ఉపాధీ హామి పథకం క్రింద నా పొలం యొక్క క్రింది భాగంలో ఫారం పాండ్స్ తవ్వుకొని మొక్కలను కాపాడుకోవచ్చుననే ఆలోచనతో యం.పి.డి.ఓ. గారిని అడిగి నాకు ఒక ఫారం పాండ్ మంజూరు చేయమని విన్నవించుకోవడం జరిగింది.

అప్పుడు యం.పి.డి.ఓ. గారు నేను సంరక్షించుకొంటున్న మామిడి మొక్కలను చూసి ఒక వారం లోపల నీకు ఫారం పాండ్ మంజూరు చేస్తాను అని చెప్పడం జరిగింది. ఫారం పాండ్‌ను మంజూరైన తర్వాత నేను గుంత తవ్వుకొన్నాను. తవ్వుకొన్న కొద్ది రోజులకే వర్షం కురిసింది. దీంతో ఫారం పాండ్ వర్షపు నీటితో నిండాయి. నేను ఇంక పర్వాలేదు వర్షపు నీటిని నిల్వ చేసుకొని ఫారం పాండ్స్ నుండి చెట్లకు నీళ్ళు అందించవచ్చునని సంబరపడ్డాను. ఆ సంబరం మరొక్క రెండు రోజుల్లోనే ఆవిరి అయ్యింది. ఎందుకనగా దిగువ ప్రాంతంలో ఫారం పాండ్స్ త్రవ్వడం వలన అతి వేగంగా వచ్చే నీటి ప్రవాహంతో ఫారం పాండ్స్ అంతా కొట్టుకొని పోయి పూడిక మట్టితో నిండిపోయింది. సుమారు 5 అడుగుల మేర మట్టి నిండింది, ఆ మట్టిని తీసివేయాలంటే సుమారు 5000 నుండి 6000 వరకు ఖర్చు అవుతుంది. అది ఎక్కడి నుండి తేవాలి

ఇస్తే మేము ఏ.పి.సి.పి.సి.డి.యల్.కు రూ. 80,000/- ల డి.డి. ఇస్తామని చెప్పడము జరిగింది. సుగమ్ ప్రాజెక్టు వారు 10 రోజుల తరువాత డి.డి. ఇవ్వడం జరిగింది. ఇచ్చిన 1 నెల లోపల ఏ.పి.సి.పి.డి.సి.యల్. వారు ట్రాన్స్ ఫార్మర్ ఇవ్వడము జరిగింది.

అప్పుడు నేను భూమిని దున్నుకొని, రెండు ఎకరాలలో టమోటా పంట సాగు చేయడము జరిగినది. ఎండ తీవ్రత ఎక్కువ కావడం వలన కొంత దిగుబడి తగ్గినా, రేటు ఎక్కువ వుండటంతో మంచి ఆదాయము వచ్చింది.

| ఖర్చులు | రూ. | ఆదాయం | రూ. |
|---|---|---|---|
| వ్యవసాయం | 15,000/- | 1వ కోత 20x600 | 0,12,000/- |
| కూలీలు | 12,000/- | 2వ కోత 30x700 | 0,21,000/- |
| పురుగు మందులు | 10,000/- | 3వ కోత 50x800 | 0,40,000/- |
| ఎరువులు | 05,000/- | 4వ కోత 70x900 | 0,63,000/- |
| | | 5వ కోత 20x500 | 0,10,000/- |
| | | 6వ కోత 10x500 | 0,05,000/- |
| **మొత్తం ఖర్చులు** | **0,42,000/-** | **మొత్తము** | **1,51,000/-** |

**నిఖర ఆదాయం 1,09,000/-**



చేయడం లేదు దీనితో పాటు ఇంకా మ్యాక్స్‌లు అభివృద్ధి చెందడానికి న్యాప్ ఫిన్ నాబార్డ్ వారి సహాయం తీసుకొన్నాం. నాబార్డు వారు ఎ.జి.యం. స్థాయి మరియు జనరల్ మేనేజర్స్ స్థాయి అధికారులు వచ్చి మ్యాక్స్‌లను సందర్శన చేయడం జరిగింది. వీరు తక్కువ కాలంలోనే మ్యాక్స్‌లు అభివృద్ధి పథకంలో ఏ విధంగా నడుస్తున్నాయి తెలియ చేసి మీకు మేము కూడా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పి ఖాద్రీ జల నిధి మ్యాక్స్‌కూ రూ. 5,00,000/- ఆర్థిక సహాయాన్ని అప్పుగా మంజూరు చేసినారు. వాటితో వ్యవసాయ లోన్లు, పాడి పశువులు, పిల్లల చదువులకు, గొర్రెల పెంపకం, డ్రిప్స్, స్ప్రింక్లర్స్, వ్యాపార అవసరాలకు సభ్యులు రూ. 1.50/- పైసల వడ్డీతో తీసుకొని తిరిగి చెల్లిస్తూ మ్యాక్స్‌లు దినదినాభివృద్ధి చెందడం జరిగింది.

ఇంతటితోనే కాకుండా తెలంగాణా ప్రాంతానికి చెందిన స్త్రీ శక్తి మ్యాక్స్ (సి.ఆర్.ఓ.పి.యస్.) సంస్థ ఆధ్వర్యంలో నడుపుతున్న మ్యాక్స్ ద్వారా రూ. 4,00,000/- దాకా ఋణం మంజూరు చేయడం జరిగింది. గ్రామంలో వున్న రైతులు రూ. 2.50/-లు దాకా డిపాజిట్ చేసినారు. ప్రస్తుతం వడ్డీ లేకుండా ఆ గ్రామాల్లో 333 మందికి ఋణం ఇవ్వటం జరిగింది. ఇందులో ప్రత్యేకంగా మ్యాక్స్ ద్వారా మరుగు దొడ్ల నిర్మాణం కొరకు ఋణం ఇప్పించడం, దానితో పాటే మ్యాక్స్ ద్వారా గ్రామ పంచాయితీలు అంతటికి మరుగు దొడ్లు నిర్మించి బహిరంగ మల విసర్జన లేని గ్రామంగా తీర్చి దిద్దాలని ప్రజలు కంకణం కట్టుకొన్నారు.

# మా గ్రామాలు ఆదర్శ గ్రామాలు

మద్దివారి గొంది, మసకవంక పల్లి గ్రామాల్లో 2011 నుండి 2014 వరకు ఎంత పెద్ద రైతుకు కూడా మరుగు దొడ్లు లేవు. అందరూ కూడా బహిరంగ మల విసర్జన చేసే వారే, అలా చేయడం వలన అప్పుడప్పుడు డయేరియా, వాంతులు, బేదులు రావడంతో అనారోగ్యాలకు గురయ్యేవారు. మరుగు దొడ్లు నిర్మించుకొని వాడాలని, వాటి వలన ఉపయోగాలు గురించి అటు ప్రభుత్వం గాని, ఇటు ఇతర సంస్థలు గాని, ప్రజలను మరుగు దొడ్లు నిర్మించుకొని పరిశుభ్రత వైపు పయనించండి అని ఏనాడు కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టలేదు. అవి అన్నియు



గుర్తించిన తరువాత జన జాగృతి సుగమ్ ప్రాజెక్టు వారు ఆ రెండు గ్రామాలలో వున్న స్త్రీలు మరియు పురుషులను చెన్నై మరియు కలకత్తా, చెన్నైలో యన్.జి.ఓ. ప్రతి నిధులు నిర్మించిన మరుగు దొడ్లను పరిశీలించి వారు వాడే విధానం పైన రెండు రోజులు క్షేత్ర సందర్శనకు తీసుకొని వెళ్ళడం జరిగింది. ఆ తరువాత కోల్‌కత్తాలోని శ్రీ రామక్రిష్ణ మిషన్ మారు మూల గ్రామాలలో నిర్మించిన మరుగు దొడ్లను క్షేత్ర సందర్శనలో చూపించడం జరిగింది. అయినా కూడా వారు ముందు విధంగానే బహిరంగ మల విసర్జన చేస్తున్నారు.

ఇందుకు జన జాగృతి సుగమ్ ప్రాజెక్టు వారు ప్రశ్నించగా అందుకు వారు, సారు అవి అన్నియు కట్టడానికి ఇబ్బంది ఏమి లేదు అప్పో, సప్పో చేసి కట్టుకొంటాం. కానీ త్రాగడానికే నీరు సరిపడలేదు, మరుగు దొడ్లు



చూసుకొందామని అంటే వ్యవసాయం తప్ప ఎలాంటి పని రాదు. చదువు సంధ్యలు లేవు, ఊరు విడిచి వెళ్ళలేని పరిస్థితి, అప్పటికే జన జాగృతి సుగమ్ ప్రాజెక్టు వారు ఖాద్రి జల నిధి మ్యాక్స్ మా ఊరిలో ఏర్పాటు చేసినారు. ఆ మ్యాక్స్ నుండి మా ఊరిలో కొంత మేర ఋణం పొందిన రైతులు వున్నారు. వారు కూడా ట్రాన్స్ ఫార్మర్‌లను మ్యాక్స్ ద్వారా పొంది, దానిని తిరిగి కంతుల వారిగా కట్టుకొంటూ కరెంటు ట్రాన్స్ ఫార్మర్ వచ్చిన తరువాత వారి బోర్ల క్రింద కూరగాయలు, వరి, వేరుశెనగ, పంటలు పెట్టి అధిక ఆదాయం గడిస్తున్నారు. అప్పుడే నేను కూడా లోను తీసుకొని ఏడాదైన డి.టి.ఆర్. తెచ్చుకొని పంటలు పెట్టాలనే ఆలోచనలో మ్యాక్స్ నుండి





లోను తీసుకోవాలని నిర్ణయించుకొని ఖాద్రీ జల నిధి మ్యాక్స్ సభ్యుల దగ్గరికి వెళ్ళడము జరిగింది. దరఖాస్తు పూర్తి చేసి ఋణము ఇవ్వమని అడగటం జరిగింది. అయితే వారు నా దరఖాస్తును పరిశీలించి రూ. 25,000/- వరకు ఇస్తారు. అయితే మ్యాక్స్‌లో కొన్ని నిబంధనలు వున్నాయి. వాటిని తూచా తప్పకుండా పాటించాలని చెప్పారు. నేను వాళ్ళ నిబంధనలము అన్ని వినడం జరిగింది. ఆ తరువాత మ్యాక్స్ ప్రతినిధులు వారి సమావేశంలో చర్చించి, నా పొలానికి వెళ్ళి పరిశీలించిన తరువాత రూ. 25,000/- ఋణము ఇవ్వడం జరిగింది. అప్పుడు రూ. 25,000/-లతో పాటు నా దగ్గర వున్న రూ. 15,000/- లు తీసుకొని జన జాగృతి సుగమ్ ప్రాజెక్టు దగ్గరకు వచ్చి మీరు చెప్పిన 50శాతము డబ్బులు సరిపోయినవి అని చెప్పగా మీరు 50శాతం మ్యాక్స్ అకౌంట్‌లో వేసి రిసిప్ట్

## ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు - లాభదాయకమైన పంటలకు తోడ్పాటు

నా పేరు వీరాంజనేయులు, నాకు 5 మంది సంతానము. మేమందరం ఉమ్మడిగానే వుంటూ వ్యవసాయం చేస్తున్నాము. ఉమ్మడిగా వున్న భూమి 10 ఎకరాలు. ఉమ్మడి భూమిలో ఒక్కొక్కరికి 2 ఎకరాల చొప్పున వస్తుంది. మేము 2012 సం.లో బోరు వేసినాము. మాకు రాను రాను వర్షా భావ పరిస్థితులు ఏర్పరడంతో భూగర్భ జలాలు ఇంకిపోయి అరకొర నీళ్ళు వచ్చేవి. ఈ కొద్ది పాటి నీళ్ల సమస్యతో పాటు కరెంటు సమస్య అధికంగా వుండటం వలన నీరు వచ్చిన పెట్టిన పంట చేతికి వచ్చేది కాదు. అలాంటి పరిస్థితులలో 2015 సం. వరకు జన జాగృతి సుగమ్ ప్రాజెక్టు వారు మా గ్రామాన్ని దత్తత తీసుకొన్నారు. అప్పటి నుండి మీ ఊరిలో చాలా మంది రైతులకు కరెంటు ట్రాన్స్ ఫార్మర్‌లు ఏర్పాటు చేసి సుమారు 12 డి.పి.లు పెట్టి కరెంటు కోత లేకుండా చేసినారు. అదే తరుణంలో మా ఊరికి వచ్చిన డి.పి.లను చూసి నేను కూడా 2 కనెక్షన్‌లకు డిపాజిట్ కట్టడం జరిగింది. అయితే డి.పి.ల ఏర్పాటుకు 80,000/- ఏ.పి.సి.పి.డి.సి.యల్. వారు అంచనా వేసి ఇచ్చినారు. ఆ డి.పి. తీసుకోవడానికి నా దగ్గర అంత డబ్బులు లేవు. అప్పుడు నేను జన జాగృతి సుగమ్ ప్రాజెక్టు వారిని సంప్రదించడం జరిగింది.



అప్పుడు వాళ్ళు ఎస్టిమేషన్‌ను పరిశీలించి అందులో 50శాతం ప్రాజెక్టు భరిస్తుంది, మీరు మిగితా 50శాతం కట్టాలని చెప్పడం జరిగింది. నేను అంత డబ్బు కట్టలేను, మాలాంటి వారికి సాధ్యము కాదు అని వెళ్ళిపోయాను. ఆ ఏడాది కూడా పంటలు చేతికి రాలేదు. ఒక పక్క నీటి సమస్య, మరో పక్క కరెంటుతో ఏమి చేయాలో అర్థము కాలేదు. మా గ్రామములో చాలా వరకు మోటార్లు అధిక లోడుతో మోటార్లు కాలిపోతూ వుంటాయి. మోటార్లు కాలిపోయినప్పుడల్లా రూ. 4000/- నుండి 5000/- వరకు ఖర్చు వస్తున్నది. ఎక్కడైనా వలస వెళ్ళి బ్రతుకు దెరువు



కట్టుకొని ఏమి చేస్తాం చెప్పడం జరిగింది ప్రతి ఒక్క గ్రామంలు అదే ధోరణి వినిపిస్తున్నారు. సంస్థ వారు ఈ విధంగా భాగ్యస్వామ్య పద్ధతిలో ప్రజలతో చర్చించడం జరిగింది, సరే మనం ఇంకేమి చేయాలి. ప్రస్తుతం వారికి త్రాగు నీరు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, వీరికి తక్షణం సహాయం క్రింద అదనంగా వీరికి ఒక బోరు వేయించాలి. బోరు వేస్తే నీళ్ళు పడవచ్చు లేక పడక పోవచ్చు. ఇది కూడా సందిగ్ధమే. చివరికి అందరూ చర్చించుకొని జన జాగృతి సుగమ్ ప్రాజెక్టు వారు ఆ గ్రామంలో వున్న చెరువులు మరియు కుంటల్లో పూడిక తీయించడం, కట్ట మరమ్మత్తులు చేయడం జరిగింది. తొలకరి వర్షాలు కురిసినప్పుడు కుంటలు నీటితో నిండిపోయినాయి. కుంటలు, చెరువుల్లో నీటి సామర్థ్యం పెరిగింది. మరొక ప్రక్క బోరు బావుల నిర్మాణం, చెక్ డ్యాంలను రినవేట్ చేయడం వలన ఎక్కడ చూసినా నీరు, అంతకన్నా ఇంకేమి కావాలి. ఆ రైతుల ఆనందమునకు అంతే లేదు. అప్పుడు గ్రామస్థులందరిని సమీకరించి యం.పి.డి.ఓ. ఆఫీసుకు తీసుకొని పోవడం జరిగింది. అప్పుడు జన జాగృతి ప్రాజెక్టు సిబ్బంది యం.పి.డి.ఓ. గారిని ఆ గ్రామంలో నెలకొన్న పరిస్థితులను క్లుప్తంగా వివరించడం జరిగింది. అప్పుడు యం.పి.డి.ఓ. గారు మీకు ఒక వారం లోపల బోరు వేయిస్తామని హామి ఇవ్వడం జరిగింది. ఆయన చెప్పినట్లు గానే బోరు వేయించారు. 550 అడుగుల దాకా బోరు వేసినారు, 250 అడుగుల్లోనే విపరీతంగా నీళ్ళు పడటం జరిగింది. అన్ని కూడా ఆ గ్రామాలలో అనుకొన్నట్లుగానే జరిగాయి.

అప్పుడు మద్దివారి గొంది గ్రామంలో 479 కుటుంబాలు వున్నాయి. కమతం పల్లి ప్రధాన గ్రామం, కమతం పల్లి యస్.సి. కాలనీ, కమతం పల్లి, బి.సి. కాలనీ మొత్తం కలిపి 242 కుటుంబాలు వున్నాయి. పై కుటుంబాలన్నింటికి పైపు లైన్ ద్వారా నీరు అందించాలంటే సాధ్యపడదు. అప్పుడు జన జాగృతి సుగమ్ ప్రాజెక్టు తరుపున యస్.సి. కాలనీ దగ్గర రూ. 36,000 లీటర్లు జి.యల్.యస్.ఆర్.ను నిర్మించి అక్కడ నుండి 3156 మీటర్లు పైపు లైను తీసి ప్రతి ఒక్క ఇంటికి ట్యాప్ కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఎత్తు ప్రదేశంలో జి.యల్.యస్.ఆర్. నిర్మించడం వలన

యస్.సి. కాలనీ నుండి బి.సి. కాలనీ వరకు కావల్సినంత నీరు అందుబాటులో వుంది.

అప్పుడు వాళ్లకు ఒక ఆలోచన వచ్చింది. కావల్సినంత నీరు మన గ్రామంలో మన ఇంటిలోనికి వస్తూ వుంది, ఇప్పుడు మరుగు దొడ్ల కట్టుకొంటే బహిరంగ మల విసర్జనకు స్వస్తి చెప్పవచ్చు కదా అని అనుకొని జన జాగృతి సుగమ్ ప్రాజెక్టును సంప్రదించడం జరిగింది. అపుడు సంస్థ వారు స్పందిస్తూ మరుగు దొడ్డి కొత్తది కట్టుకొంటే 5000లో రినవేట్ చేసుకొంటే 3000 లు ఇస్తామని చెప్పినారు. 2014 లో 24 మంది రినవేట్ చేసుకొన్నారు. 2015లో 10 మంది రినవేట్ చేసుకొన్నారు. వారంతా బయటికి వెళ్లకుండా కుటుంబ సభ్యులందరు మరుగు దొడ్లు వాడుతున్నారు. వీళ్లను చూసి మిగితా సభ్యులు కూడా మరుగు దొడ్లు నిర్మించుకొంటాము. మాకు ఇవ్వండి చాలా ఇబ్బందిగా వుంది బయటకు వెళ్లడానికి అని అడగటం జరిగింది. ఎందుకు ఇబ్బంది వుంది, మీరు ముందు ఎలా వెళుతున్నారో అలా చేయండి అని అడుగగా, సార్ ముందు మావూరి చుట్టూ విపరీతంగా కంప చెట్లు వుండేవి. ప్రస్తుతం ఆ పొలం యజమానులు బొగ్గుల బట్టీల కోసం అమ్ముకొని వేర్లతో సహా పీకేసినారు. ఎక్కడకు వెళ్లాలన్నా జన సంచారం, చాలా కష్టంగా వుంది. మీ ప్రాజెక్టు వలన ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చినారు. కావల్సినంత నీరు మాకొస్తున్నాయి. మీరు సహాయం చేస్తే మేము ముందుకొచ్చి మరుగు దొడ్లు కట్టుకొంటాము అని చెప్పడం జరిగింది. అప్పుడు ఆ గ్రామంలో 246 మరుగు దొడ్లు గవర్నమెంట్ వారు మంజూరు చేసినారు. వాళ్లందరికి జన జాగృతి సుగమ్ సిబ్బంది దగ్గరుండి టి.ఎ. తో మార్కింగ్ ఇప్పించినారు. 246 మరుగు దొడ్లు నిర్మించుకొన్నారు. ప్రభుత్వం వారు రూ. 15,000/- సంస్థ రూ. 4,000/- కలిపి మొత్తం రూ. 19,000/- రూపాయలతో ప్రజలు రూ. 20,000/- దాకా అదనం ఆ ఖర్చు చేసి అందరూ కట్టించుకొన్నారు. మొత్తం కలిపి రూ. 39,000/- దాకా ఖర్చు అయినది. ఆ గ్రామాలలో ఎవరు కూడా బహిరంగ మల విసర్జన చేయకూడదు అని నిబంధనలు కూడా పెట్టుకొన్నారు. ఈ గ్రామాలు ఈ రోజున అభివృద్ధి పథకంలో



నడవడానికి మా గ్రామంలో నీటి నిల్వ కార్య క్రమాలు చేయడం వలన అటు త్రాగు నీరు గాని, ఇటు సాగు నీరుకుగాని, ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన లేదు. ప్రజల జీవన విధానంలో మార్పులు వచ్చాయి. ఆర్థికంగా నిలదొక్కుకొన్నాం, ప్రజలందరూ సంస్థకు ధన్యవాదములు తెలుపుకొన్నారు.

ప్రజలందరూ పూర్తి స్థాయిలో మరుగు దొడ్లు వాడేటట్లు కట్టుబాట్లు పెట్టుకొన్నారు. ఇవే కాకుండా మ్యాక్స్ ద్వారా గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చయడం అంటే హెల్త్ క్యాంపలు, పారిశుద్యం మొదలగు కార్యక్రమాలు సుగమ్ ప్రాజెక్టు ద్వారా చేపట్టడం జరిగింది. ప్రస్తుతం రెండు మ్యాక్స్‌ల్లో కలిపి రూ. 21,95,000/- లు దాకా టర్నోవర్ వుంది. ఇవే కాకుండా యం.వి.కె.లు ద్వారా రెండు మ్యాక్స్‌లను గుర్తించి మన విత్తన కేంద్రాల ద్వారా రైతులకు కావల్సిన వేరుశెనగ, కందులు, చిరుదాన్యాలు, నవదాన్యాలు అన్నియూ కూడా యం.వి.కె.ల ద్వారా కొనుగోలు చేయడం, నాణ్యమైన విత్తనం అందించడం జరిగింది.

వీటికి వ్యవసాయ శాఖ నుండి రూ. 2,20,000/- లు దాకా మ్యాక్స్ అకౌంట్స్‌లలో జమ చేయడం జరిగింది. ఇలా చేయడం వలన రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, ఒక ప్రక్క మరియు దలారి వ్యవస్థను అరికట్టడం నాణ్యమైన విత్తనం మన గ్రామంలోనే దొరికేటట్లు ప్రణాళికలు సిద్దం చేసుకోవడం జరిగింది. ఏ ఒక్క రైతుకు విత్తన కొరత లేకుండా చూడాలన్నది మ్యాక్స్ ఉద్దేశం. ఒక ప్రక్క జన జాగృతి సుగమ్ ప్రాజెక్టు సహకారం, మరొక ప్రక్క గవర్నమెంట్ సహాయ సహకారాలు. ఇవి అన్నియూ కూడా గ్రామాభివృద్ధికి తోడ్పాటునిస్తున్నాయి. ప్రస్తుతం రెండు మ్యాక్స్‌లలో కూడా నగదు లావాదేవీలు వుండవు, అన్నియు కూడా ఖాతా ద్వారానే జరుగుతున్నాయి. ఎంతో మంది అధికారులు, అనధికారులు కూడా వచ్చి మ్యాక్స్ ద్వారా గ్రామాల అభివృద్ది చెందాలంటే ఈ గ్రామాలే చాలా ఆదర్శం అని చెపుతున్నాయి.